GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం-జనవరి 06-2024 పేజీలు : 4

ముఖేశ్ అంబానీని దాటేసిన గౌతమ్ అదానీ

టీ మీడియా, జనవరి 5, న్యూఢిల్లీ:

సంపన్నుల ర్యాంకింగ్‌లో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ మధ్య పోటీ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ లిస్టులో మళ్లీ గౌతమ్ అదానీ టాప్ ప్లేస్ కొట్టేశాడు. హిండన్‌బర్గ్ ఆరోపణలపై విచారణ అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చడంతో అదానీ ఆస్తులు మళ్లీ పెరిగాయి. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ జాబితా ప్రకారం.. ఒక్క రోజులోనే అదానీ ఆస్తి 7.7 బిలియన్ల డాలర్లు పెరిగింది. దీంతో ఆయన నికర ఆస్తి విలువ 97.6 బిలియన్ల డాలర్లుక చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ చైర్మెన్ అంబానీ ఆస్తి విలువ ప్రస్తుతం ఇండెక్స్ ప్రకారం 97 బిలియన్ల డాలర్లుగా ఉంది. హిండన్‌బర్గ్ రిపోర్టుతో గత ఏడాది తీవ్ర ఒడిదుకులు ఎదుర్కొన్న అదానీ మళ్లీ పుంజుకుంటున్నారు. 1980 దశకంలో డైమెండ్ వ్యాపారిగా ఉన్న ఆయన తన సామ్రాజ్యాన్ని విస్తరించారు. అయితే గత ఏడాది స్టాక్ మార్కెట్‌లో ఆయన కంపెనీలకు భారీ షాక్ తగిలింది. దాదాపు 150 బిలియన్ల డాలర్ల మార్కెట్‌ను ఆయన కోల్పోయారు. ఆ ఘటన తర్వాత మళ్లీ ఇన్వెస్టర్లను రాబట్టేందుకు అదానీ తీవ్రంగా కృషి చేశారు.

జాతీయ రాజకీయాలకు వేదికగా తెలంగాణ

రాష్ట్రం నుంచి అగ్రనేతల పోటీ?

మోదీ, సోనియా సై అంటారా?

టి మీడియా, జనవరి 5,ఢిల్లీ :

జాతీయ రాజకీయాలకు తెలంగాణ వేదిక కాబోతోందా? రెండు జాతీయ పార్టీల అగ్రనేతలు ఇక్కడి నుంచే పోటీ చేయబోతున్నారా? రాష్ట్రం నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్న తమ నేతల విజ్ఞప్తిని వారు మన్నిస్తారా? అలా అయితే.. తెలంగాణ నుంచి పోటీ చేసే ఆ జాతీయ పార్టీలు ఏవి ? ఇంతకీ ఆ ఇద్దరు అగ్రనేతలు ఎవరు? వారిద్దరి అరంగేట్రంతో తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం ఎలా మారబోతోంది ?

తెలంగాణ నుంచి బరిలోకి సోనియా?

అసెంబ్లీ ఎన్నికలతో దేశవ్యాప్తంగా హాట్‌హాట్ చర్చకు తెరలేపిన తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ రాజకీయాలు రాష్ట్రానికి వేదిక కాబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని టీపీసీసీ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇక్కడ కాంగ్రెస్ బలంగా ఉందని.. సోనియా ఇక్కడి నుంచి పోటీ చేస్తే పార్టీకి తిరుగుండదని రాష్ట్ర నేతలు భావిస్తున్నారు. అంతేకాదు.. ఆమె పోటీ చేయడం వల్ల ఆ ప్రభావం తెలంగాణతోపాటు ఎన్నికలు జరగనున్న ఆంధ్రప్రదేశ్‌పై కూడా చూపించి మెజార్టీ సీట్లు గెలుచుకునే అవకాశముందని భావిస్తున్నారు.

సోనియా లేదా ప్రియాంక పోటీ చేస్తే..

గతంలో ఇందిరాగాంధీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్న కాంగ్రెస్ నేతలు.. సోనియా కూడా కాంటెస్ట్ చేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ బలంగా ఉన్న భువనగిరి, నల్గొండ, ఖమ్మం స్థానాల్లో ఒకచోట నుంచి ఆమె పోటీ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. లేదా ఇందిరా గాంధీ గతంలో పోటీ చేసిన మెదక్ పార్లమెంట్ నుంచి సోనియాగాంధీ గానీ ప్రియాంక గాంధీ గానీ పోటీ చేస్తే కాంగ్రెస్‌కు బాగా కలిసి వస్తుందని చెబుతున్నారు పార్టీ నేతలు.

తెలంగాణ నుంచి ప్రధాని మోదీ పోటీ?

మరోవైపు బీజేపీ నేతలు కూడా ఇదే బాటలో నడుస్తున్నారు. ఏకంగా ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని కోరుతున్నారు వారు. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ప్రధానికి లేఖ రాయడంతో పాటు స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రధాని తెలంగాణ నుంచి పోటీ చేస్తే దక్షిణాదిలో బీజేపీ మరింత బలపడే అవకాశముందని కమలనాథులు భావిస్తున్నారు.

మల్కాజ్ గిరి నుంచి మోదీ పోటీ?

బీజేపీ బలంగా ఉన్న మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే బాగుంటుందని రాష్ట్ర నేతలు కోరుతున్నారు. ఈ నియోజవకర్గం పరిధిలో నార్త్ ఇండియన్స్ ఎక్కువగా ఉండటం, కంటోన్మెంట్ ఏరియా కూడా మల్కాజిగిరి పరిధిలోకి రావడం కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. ప్రధాని తెలంగాణ నుంచి పోటీచేస్తే ఆ ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై పూర్తిగా పడుతుందని.. ఒకవేళ నార్త్ ఇండియాలో సీట్లు తగ్గినా ఇక్కడ గెలిచే స్థానాలతో వాటిని భర్తీ చేసుకోవచ్చని చెబుతున్నారు.బీజేపీ బలంగా ఉన్న నియోజకవర్గాల్లో మల్కాజిగిరి ఒకటి కావడంతో ఇక్కడ టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. హుజూరాబాద్, గజ్వేల్ నుంచి పోటీ చేసి రెండు చోట్ల ఓడిపోయిన ఈటల రాజేందర్ మల్కాజిగిరి నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మురళీధర్‌రావు కూడా ఈ నియోజకవర్గంలో గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు, మిల్లెట్ టిఫిన్స్ వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.

టికెట్ ఆశిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత

ఇక అండతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత మల్క కొమురయ్య సైతం ఇక్కడి నుంచే టికెట్ ఆశిస్తున్నారు. ఇటీవలే కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన ఆయన.. తన మనసులో మాట బయటపెట్టినట్లు సమాచారం. గతంలో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో పోటీచేసి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు సైతం టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.ఒకవేళ రాష్ట్ర నేతల విజ్ఞప్తి మేరకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అగ్ర నేతలు రాష్ట్రం నుంచి బరిలోకి దిగితే జాతీయ రాజకీయాలలో తెలంగాణ మరోసారి చర్చనీయాంశంగా మారడం ఖాయం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

సంక్రాంతి పండుగకు ప్రత్యేక బస్సులు

- **ఆర్టీసీ ఎండి సజ్జనార్**

టీ మీడియా, జనవరి 5, హైదరాబాద్ :

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారికి టీఎస్ఆర్టీసీ శుభవార్త ప్రకటించింది. ప్రత్యేకంగా 4,484బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. జనవరి 6 నుంచి 15 వరకూ ఈ సర్వీసులు అందుబాటులో ఉండను న్నాయి.హైదరాబాద్ నుంచి ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర లకు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులు ప్లాన్ చేశారు. ప్రత్యేక సర్వీసుల్లో మహి ళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని కూడా చెప్పా రు.చార్జీ పెంపు లేకుండానే ప్రత్యేక బస్సులు ఏర్పాలు చేసినట్టు ఎండీ సజ్జనార్ చెప్పారు. ప్రయాణికులకు ఎటువంటి

అసౌకర్యం కలగనీయమ న్నారు. ఉప్పల్ క్రాస్ రోడ్, ఎల్‌బీ నగర్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ తదితర రద్దీ ప్రాంతాల్లో ఆర్టీసీ ప్రయాణి కులకు ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేసినట్టు కూడా తెలిపారు. బస్‌భవన్, మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్ల నుంచి రద్దీ ప్రాంతాల్లోని పరిస్థితులను ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తుంటామని అన్నారు. ప్రయాణికులు త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకునేం దుకు వీలుగా టోల్‌ప్లాజాల వద్ద ఆర్టీసీ బస్సుల కోసం ప్రత్యేక లేన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అధిక చార్జీలు చెల్లించి ప్రజలు ప్రైవేటు బస్సుల్లో ప్రయాణించనక్కర్లేదని, ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవా లని ఆర్టీసీ ఎండి సజ్జనార్ సూచించారు.

సిఎం జగన్

టీ మీడియా, జనవరి 5, తాడేపల్లి :

అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందనివారికి మరో అవకాశమిస్తూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. గత ఆగస్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు

లబ్ధిదారులు ఎవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కావొద్దు

అమలైన వివిధ సంక్షేమ పథకాలు అందనివారికి నిధులను సిఎం జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ.. లబ్ధిదారులెవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కాకూడదన్నారు. అర్హత ఉండి సాంకేతిక కారణాలతో లబ్ధి అందనివారికి నగదు జమ చేస్తున్నామని తెలిపారు. 68,990 మందికి రూ. 97.76 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి 6 నెలలకోసారి ఈ నిధుల విడుదల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గత 55 నెలల్లో డీబీటీ ద్వారా రూ. 2,46,551 కోట్లు అందించామన్నారు. వలంటీర్లు స్వయంగా వెళ్లి లబ్ధిదారులతో దరఖాస్తులు పెట్టించాలని సిఎం ఆదేశించారు.

మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై విచారణ ప్రారంభం

టి మీడియా, జనవరి 5, హైదరాబాద్:

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ ఆనకట్ట కుంగుబాటు రాష్ట్రంలో కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కుంగుబాటుకు కారణాలను తెలుసుకునేందుకు విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ మెథడ్ (ఈఆర్ఎం) విధానాన్ని ఉపయోగించి నిర్ధరణ పరీక్షలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ ఆనకట్టలోని ఏడో బ్లాక్ గత అక్టోబర్‌లో కుంగిన విషయం తెలిసిందే. ఏడో బ్లాక్‌లోని20 వ పిల్లర్‌తో పాటు 19, 21 పిల్లర్లు కొంత మేర కుంగాయి. అయితే అందుకు కారణాలు తెలుసుకోవడంపై అధికారులు, ఇంజనీర్లు ఇప్పటికే దృష్టి సారించారు. విచారణ కోసం ఇప్పటికే కాఫర్ డ్యాం నిర్మాణ పనులు చేపట్టారు. మరోవైపు కుంగుబాటుకు గురైనచోట భారీ మోటార్లతో నీరు తోడుతున్నారు. ప్రాథమిక పరీక్షలతోపాటు ఇన్వెస్టిగేషన్ పనులు కొనసాగుతున్నాయి. తొలుత కుంగుబాటుకు గురైన ఏడో బ్లాక్ వద్ద పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత మిగిలిన బ్లాకులలో పరీక్షలు చేస్తామని అధికారులు తెలిపారు.

జపాన్‌లో 92కి చేరిన భూకంప మృతుల సంఖ్య

టీ మీడియా, జనవరి 5, టోక్యో :

జపాన్‌లో భూకంప మృతుల సంఖ్య 92కి చేరింది. గల్లంతైన వారి సంఖ్య 242కి చేరిందని అధికారులు శు క్రవారం తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరం రోజున 7.5 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. అనంతరం వందలాదిగా వచ్చిన ప్రకంపనలకు సుమారు 330 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, గురువారం మధ్యాహ్నం వాజిమాలోని వారి నివాసాల శిథిలాల నుండి ఇద్దరు మహిళలను బయటకు తీసినట్లు తెలిపారు. భూకంపం ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో నోటో ద్వీపకల్పంలోని ఓడరేవు నగరమైన వాజిమా కూడా ఒకటి. ప్రకంపనల తీవ్రతకు అగ్ని ప్రమాదం సంభవించడంతో వందలాది ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇప్పటికీ ఆ ప్రాంతమంతా మసి, పొగ వ్యాపించి ఉన్నాయి. సుజు ప్రాంతం కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఫిషింగ్ బోట్లు మునిగిపోయాయి. సునామీ ధాటికి బోట్లు ఎగిరిపడ్డాయి. ఇషికావా ప్రాంతానికి విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయాయి. సుమారు 30,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా, రెండు సమీప గ్రామాలు సహా 89,800 గృహాలకు నీటి పంపిణీ నిలిచిపోయింది. వందలాది మంది ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్నారు.

ధాన్యం కొనుగోలు దోపిడీ

కేంద్రాల్లో రూ.10 కేజీల అదనం

- **ప్రయివేటుగా విక్రయిస్తే రూ.200 నష్టం**

టి మీడియా, జనవరి 5,విజయనగరం:

జిల్లా గుర్ల మండలం పెదనాగళ్ల వలసకు చెందిన పిసిని సత్యం ఒకటిన్నర ఎకరాల్లో వరి సాగు చేశారు. తిండికి ఉంచుకోగా మిగిలిన ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధపడగా స్థానిక కొనుగోలు కేంద్రం నుంచి గోనె సంచులు ఇవ్వలేదు. సొంత సంచులు, వాహనంతో సమీపంలోని ఓ మిల్లుకు తీసుకెళ్లాలని కొనుగోలు కేంద్రంలోని సిబ్బంది ఉచిత సలహా ఇచ్చారు. దీంతో, ఆయన అనివార్యంగా స్థానిక దళారులకు క్వింటాలు రూ.1900 చొప్పున 20 క్వింటాళ్ల ధాన్యం విక్రయించారు. ప్రభుత్వం తీరు వల్ల దళారులు తక్కువ ధర చెల్లిస్తున్నారంటూ 'ప్రజాశక్తి' ఎదుట సత్యం వాపోయారు. పంతులుగారి పేరున ఉన్న భూములు వివాదంలో ఉండడంతో తమ ఊరిలో ఉన్న చాలా భూములు రికార్డుల్లోకి ఎక్కలేదని, దీంతో, ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశం లేక వ్యాపారులకే ఎంతోకొంతకు అమ్ముకోవాల్సి వస్తోందని అదే గ్రామానికి చెందిన బెవర రాంబాబు, సెట్టి సత్యం అనే రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రం సిబ్బంది సూచన మేరకు ధాన్యాన్ని మిల్లుకు తీసుకెళ్తే, అక్కడ క్వింటాలుకు ఆరు కేజీల చొప్పున అదనంగా తీసుకున్నారని పాలవలసకు చెందిన బూడి రామునాయుడు చెప్పాడు.

తూకంలో మోసాన్ని భరించలేక పాలవలస పంచాయతీ నక్కపేటకు చెందిన ముద్దాడ పండోడు%్రూ% పెనుమజ్జిపేట వ్యాపారికి క్వింటాలు రూ.1900 చొప్పున 50 క్వింటాళ్ల ధాన్యం తెగనమ్ముకున్నారు.విజయనగరం జిల్లాలో దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఈ ఏడాది 'ఎ' గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.2203, సాధారణ రకం రూ.2,183 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. జిల్లాలో 500 గ్రామ సచివాలయాలకు అనుసంధానంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు, అక్కడ సిబ్బంది, తూకం, తేమ శాతం కొలిచే సాధనాలు, గోనె సంచులు, జిపిఎస్ సిస్టం కలిగిన వాహనాలను అందుబాటులో ఉంచినట్టు అధికారులు చెప్తున్నారు. వాస్తవానికి ఆయా కేంద్రాల్లో సిబ్బంది తప్ప, సౌకర్యాలేవీ లేవు. అక్కడికి వెళ్లిన రైతులకు ఓ కాగితం ముక్క చేతిలోపెట్టి పలానా మిల్లుకు ధాన్యం తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. గోనె సంచులు, వాహన సదుపాయం అందుబాటులో లేక రైతులు రోజుల తరబడి ఎదురు చూస్తున్నారు. గోనె సంచులు కొనుగోలు చేసి, అద్దె ట్రాక్టరు లేదా నాటుబళ్లపై సంబంధిత మిల్లులకు తీసుకెళ్తే, అక్కడ అదనంగా 6 కేజీల నుంచి 10 కేజీల వరకు గుంజుతున్నారు. ఈ లెక్కన కిలో రూ.22 చొప్పున ప్రతి క్వింటాలుకు రూ.132 నుంచి రూ.220 వరకు రైతు నష్టపోతున్నాడు. గోనె సంచులు తిరిగి ఇవ్వడం లేదు. ప్రయివేటు వ్యాపారులు గ్రామాల్లో రంగ ప్రవేశం చేసి క్వింటాలుకు రూ.1900 నుంచి రూ.1950 ధర ఇస్తున్నారు. దీంతో, క్వింటాలుకు రూ.200 వరకు రైతులు నష్టపోతున్నారు. జిల్లాలోని రైసు మిల్లులు ప్రజాప్రతినిధులవి, రాజకీయ నాయకులవి కావడం, వ్యాపారులు కూడా వారి అనుయాయులు కావడంతో వీరితో అధికారులు కుమ్మక్కవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తాం

- **మంత్రి దామోదర**

టీ మీడియా, జనవరి 5, సంగారెడ్డి :

రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17,18వ వార్డులలో ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అందోల్ నియోజకవర్గ ప్రజలు నాకు సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. అందోల్‌ను అభివృద్ధి దశలో ముందంజలో ఉంచేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు.

ఎసిబి కి పట్టుబడ్డ కెయు ఆసిస్టెంట్ రిజిస్టర్

- **నాలుగు కార్యాలయాల కు ఆయనే బాస్**

టీ మీడియా, జనవరి 5, వరంగల్ :

కాకతీయ యూనివర్సిటీ లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏఆర్ కిష్టయ్య రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. అయితే విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, ఇతర రుసుముల స్వీకరణలో జరిగిన రూ. 3 కోట్ల కుంభకోణంపై ఏ ఆర్ కిష్టయ్య, ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య పై కమిటీ విచారణ చేస్తున్న సయమంలోనే వీసీ రమేష్ కిష్టయ్య ను క్యాంపస్ కు మార్చారు. న్యాక్ కోసం కేటాయించిన రూ.10 కోట్ల బిల్లుల్లో చేతి వాటం కోసమే కిష్టయ్యను క్యాంపస్ కు వీసీ బదిలీ చేయించారని గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి.యూనివర్సిటీ లో కీలకైన నాలుగు కార్యాలయాలకు కిష్టయ్య ను ఒక్కడినే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా వీసీ నియమించారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. న్యాక్ సందర్భంగా వర్సిటీలో రోడ్లు, హాస్టళ్లు, ఇతర బిల్డింగ్ ల కోసం రూ.10 కోట్ల కేటాయించారు. వీటిలో కమీషన్ల కోసమే బిల్డింగ్ డివిజన్, పబ్లికేషన్స్ సెల్, హాస్టల్ ఆఫీస్ తో పాటు యూనివర్సిటీ ఆడిట్ ఆఫీస్ కు కూడా కిష్టయ్య నే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా నియమించారు. ఒక్క హాస్టల్ లోనే పాలు అమ్మే వ్యాపారి దగ్గరి నుంచి రూ. 50 వేలు లంచం తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. యితే ఇంకా దీని వెనుక పెద్ద పెద్ద తిమింగలాలు ఉన్నాయనే అనుమానంతో ఏసీబీ విచారణ జరుపుతోంది. బిల్లులు తయారు చేసేదీ తానే%్రూ% ఆ బిల్లులు పాస్ చేసేది తానే కావడంతో ఏ.ఆర్ కిష్టయ్య చేతి వాటానికి అంతు లేకుండా పోయిందనే అరోపణలు ఉన్నాయి.

హస్తినలో సీఎం రేవంత్ బిజీబీజీ

- **పలువురు కేంద్ర మంత్రులతో భేటీ**
- **పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వండి**

టీ మీడియా, జనవరి 5, ఢిల్లీ :

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. శు క్రవారం రెండో రోజు న్యూఢిల్లీలో తన సమావేశాలను కొనసాగిస్తున్నారు. కాగా, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ సోనీ, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో సీఎంతో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఉన్నారు. ఇక.. %ఖూరాజ% చైర్మన్‌తో జరిగే సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పునరుద్ధరించే రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలపై సీఎం రేవంత్ చర్చించారు. రిక్రూట్‌మెంట్ పరీక్షల నిర్వహణలో యూపీఎస్‌సీ అవలంబిస్తున్న పద్ధతులను అధ్యయనం చేయాల్సిందిగా రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి కలిసే అవకాశం

మిగతా 3లో

తిరుమల నుండి అయోధ్యకు లక్ష లడ్డూలు

● టిటిడి ఈఒ ధర్మారెడ్డి

టీ మీడియా, జనవరి 5, తిరుపతి :

ఈనెల 22వ తేదీన అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడికి తిరుమల నుండి లక్ష లడ్డూలను పంపనున్నట్లు టిటిడి ఈఒ ధర్మారెడ్డి ప్రకటించారు. శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహించిన 'దయల్ యువర్ ఈఒ' కార్యక్రమంలో ధర్మారెడ్డి మాట్లాడారు. అయోధ్యకు పంపనున్న ఒక్కో లడ్డూ 25 గ్రాములు ఉంటుందని తెలిపారు. సనాతన హైందవ ధర్మ ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు తిరుమలలో ధార్మిక సంస్థలతో సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సదస్సుకు దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరవుతారని తెలిపారు. వేంకటేశ్వరుడి భక్తులు నకిలీ వెబ్ సైట్ల కారణంగా మోసపోకూడదనే ఉద్దేశంతోనే అధికారిక వెబ్ సైట్ %ఎవజుర్‌ష్ట్రుఖుఎం.ఖజూ.స్ర్రశీజ.అఅ% లో మాత్రమే ఆర్జితసేవలు, దర్శనం, విరాళాలు, వసతి బుక్ చేసుకోవాలని భక్తులను కోరుతున్నట్లు ఈవో చెప్పారు. ధనుర్మాస కార్యక్రమాల ముగింపులో భాగంగా జనవరి 15న తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో సాయంత్రం 6.30 నుంచి 8.30 గంటల వరకు 'శ్రీ గోదా కల్యాణం' వైభవంగా నిర్వహిస్తామన్నారు. జనవరి 16న కనుమ పండుగ సందర్భంగా శ్రీవారి పార్వేట ఉత్సవం నిర్వహించనున్నట్లు ధర్మారెడ్డి ప్రకటించారు.

పొర్లుదండాలతో అంగన్వాడీల నిరసన

టీ మీడియా, జనవరి 5, మహానంది:

మహానందిలో తహశీల్దార్ కార్యాలయం ముందు 25 వ రోజు సమ్మెలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు శుక్రవారం పొర్లు దండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ కుటుంబాలను వదిలి మహిళలు రోడ్డులెక్కుతున్నారంటే ఇది కేవలం జగన్మోహన్ రెడ్డి పుణ్యమేనని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. 25 రోజులుగా అంగన్వాడీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే ను ఆహ్వానించిన ఉద్యమకారులు

టీ మీడియా, జనవరి 5, గోదావరిఖని :

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నందన గార్డెన్లో జనవరి 7 న ఆదివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలలో ఉద్యమ కారులకు చోటు కల్పించినందుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత సభ ద్వారా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సభకు రావాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని శుక్రవారం కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి ఆహ్వానించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి పిడుగు కృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడు నారాయణరెడ్డి నాయకులు దేవిలక్ష్మి నరసయ్య,బిందం రాజి రెడ్డి,అనుముల కళావతి,పర్స స్వాతి,ఠాకూర్ లలితాదేవి, ఓల్లాల మల్లేష్, కుసుమ వెంకటేష్,రౌతు సందీప్, మామిడాల శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీని కలిసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న టి. రామదాసు ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపి, వనపర్తి జిల్లాలోని యువత గురించి ఈ తరం యువత తప్పుడు మార్గంలో వెళ్ళకుండా చూడాలని, గంజాయి, డ్రగ్స్ లాంటీ వాటిని జిల్లాలో నిర్మూలించాలని , దానికి మావంతు సహకారం తప్పకుండా ఉంటుంది అని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్ తెలిపారు.

ఆరు గ్యారంటీలు సద్వినియోగం చూసుకోవాలి

● మాజీ కౌన్సిలర్ చుక్కరాజు మండ్ల దేవన్న నాయుడు

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా వనపర్తి పట్టణ శుక్రవారం ఒకటో వార్డు రాయిగడ్డ వీధిలో ప్రజా పాలన ఆరు గ్యారంటీలో సీఎం రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు ఆరు గ్యారెంటీల కార్యక్రమం సందర్భంగా వారు కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆరు గ్యారంటీలో లోని ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు వార్డుల్లో ప్రతి ఒక్కరు ఆరు గారంటీ పథకాలను దరఖాస్తు చేసుకోవాలి కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల అభ్యున్నతి కోసం పాటుపడి ఉందని ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఆరో తారీకు తర్వాత మండల కేంద్రంలో దరఖాస్తు ఇవ్వాలి మండ్ల దేవన్న అని అన్నారు. ఆరు గ్యారెంటీలు వార్డులో కాంగ్రెస్ నాయకులు స్వయంగా ఫామ్స్ ఫిలప్ చేస్తూ అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలని ప్రజాపాలన స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రాజ్,కిరణ్, సూగురు భాస్కర్, గణేష్ పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారి, పి అనిల్ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది నరేష్ గౌడ్, ఆర్పీలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

సదుర్ల. బాలరాజు అనే నాయిబ్రాహ్మణ కుటుంబానికి చెందిన వ్యక్తి ఇటీవల అస్వస్థతకు గురై మరణించడం జరిగింది. అతను చాలా బీదవాడు అని సంఘ పెద్దలు రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే స్పందించిన రావుల 5000/- రూపాయలు పార్టీ నాయకుడు నందిమల్ల.అశోక్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్నరాములు, నందిమల్ల. రమేష్, సిరీవాటి.సురేష్,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అశ్విని.రమేష్, మోహన్ కుమార్, కృష్ణాయ, ఆంజనేయులు, చంద్రకుమార్, సంపత్, మహేందర్, రఘు, బాబు, భారత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం నిరంజన్ రెడ్డి ఇంటికి చేరుకుంటున్న క్రమములో స్కూల్ వెళుతున్న విద్యార్థినిలు నమస్కారం చేసి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి క్షేమ సమాచారం తెలుసుకొని మధ్యాహ్న భోజనం ఎట్లా వుంది బాగా చదువు కుంటున్నారా అని కుశల ప్రశ్నలు అడిగారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని అన్నారు. ఆప్యాయంగా పలకరించిన నిరంజన్ రెడ్డికి విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్ అప్ డేట్ సమయంలో నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలి

● అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

టీ మీడియా, డిసెంబర్ 5, పెద్దపల్లి :

ఆధార్ అప్ డేట్ సమయంలో నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. ఆధార్ కార్డులో మన వివరాలను అప్ డేట్ చేసుకునే సమయంలో రిసిప్ట్ లో వచ్చే రుసుము డబ్బులు మాత్రమే చెల్లించాలని, అధిక డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని , ఆధార్ కార్డు కేంద్రాలు, మీ-సేవ కేంద్రాలలో అధిక డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

ముఖ్యమంత్రి సమ్మతి లేకుండా తొలగించలేం

● సుప్రీంకోర్టు

టీ మీడియా, డిసెంబర్ 5, న్యూఢిల్లీ :

రాష్ట్ర ముఖ్యమంత్రి సమ్మతి లేకుండా అరెస్టయిన తమిళనాడు మంత్రి వి.సెంథిల్ బాలాజీని తొలగించలేమని సుప్రీంకోర్టు శుక్రవారం పేర్కొంది. " ఓ మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు ఉందా మరియు సంబంధిత వ్యక్తి మంత్రిగా కొనసాగాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే అధికారం ముఖ్యమంత్రికి వదిలివేయాలి అని హైకోర్టు పరిగణించడం సరైనదే" అని జస్టిస్ అభరు శ్రీనివాస్ ఒకా నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. " ఇందులో జోక్యానికి ఆస్కారం లేదని మేము భావిస్తున్నాము. మద్రాస్ హైకోర్టు అభిప్రాయంతో మేము ఏకీభవిస్తున్నాము, ఎటువంటి జోక్యం అవసరం లేదు" అని పేర్కొంది. మంత్రి తొలగింపుపై మద్రాస్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సామాజిక కార్యకర్త ఎంఎల్. రవి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ప్రజాధనం ద్వారా లభించే ప్రోత్సాహకాలు మరియు అలవెన్సులను మంత్రి అనుభవిస్తున్నారని, కస్టడీలో ఉన్న వ్యక్తి అధికారిక విధులు నిర్వహించలేరని అలాంటి సమయంలో బాలాజీని ఎందుకు తొలగించకూడదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

ఆరు గ్యారెంటీలను ప్రజా పాలనలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆరు గ్యారెంటీ లను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వనపర్తి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో జరుగుతున్న ప్రజా పాలన కేంద్రాలను వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కౌన్సిలర్లతో కలసి సందర్శించారు. అందులో భాగంగా 30వ, 13వ వార్డులో ఐజయ కాలనీలో రాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి సెంటర్లో లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో గత ఎన్నికలలో హామీ ఇచ్చి ప్రజా పాలన పేరు మీద దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని ఈ ప్రజా పాలన దరఖాస్తులలో లబ్ధిదారులకు ప్రజలకు పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని తెలియజేశారు. ఎన్నికలలో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మరొక సారి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసే విధంగా ఈ దరఖాస్తుల స్వీకరణ ఉందని దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలు ప్రతి లబ్ధిదారునికి వర్తిస్తాయా లేదా అనే అనుమానాలు ప్రజల్లో రికేట్టుతున్నాయని ఒక లబ్ధిదారునికి ఒకటే పథకం వర్తిస్తుందా లేదా ఆరు గ్యారెంటీలు ఆరు పథకాలు వర్తిస్తయా అనే అనుమానంలో ప్రజలు తికమక పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఎంపిక ప్రక్రియలో ప్రధాన భూమిక అయిన రేషన్ కార్డు జారీ చేయకుండా దరఖాస్తులు స్వీకరించడం ఇది కాలయాపన చేయడమే అవుతుందన్నారు. మొదటగా లబ్ధిదారులు అందరికీ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఆరు గ్యారంటీలు ప్రతి లబ్ధిదారునికి చేకూర్చే విధంగా నిబంధనలను రూపొందించాలని ఒక లబ్ధిదారునికి ఒకే పథకం అందిస్తామని చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మరొక్కసారి మోసం చేసినట్టే అవుతుందని అన్నారు. ఇలా చేస్తే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తిరుగుబాటు తప్పదని అన్నారు. కావున ప్రభుత్వం ఈ అనుమానాలను నివృత్తి చేసి ప్రజలందరికీ పథకాలు అందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహేష్, వార్డ్ ఆఫీసర్ కృష్ణవేణి, ఆర్పీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ పరిషత్ ఉమ్మడి మండల కార్యవర్గం ఏకగ్రీవం

టీ మీడియా, జనవరి 5, పెబ్బేరు:

బ్రాహ్మణ కుటుంబాల్లోని నిరుపేదలైన బ్రాహ్మణులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తామని వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జోషి గోపిస్వామి తెలిపారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయప్రాంగణంలో గురువారం రాత్రి ఉమ్మడి మండల బ్రాహ్మణ నూతన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మీది వేముల గురురాజాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా గోవర్ధన కృష్ణ ప్రసాద్, కోశాధికారిగా నాయకంటి వెంకటేశ్వర శర్మలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆలయంలో ఏర్పాటుచేసిన బ్రాహ్మణ సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర బ్రాహ్మణ సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా జిల్లా సంఘం సభ్యులు కృషి చేస్తారని తెలిపారు. కొన్ని గ్రామాలలో నేటికీ బ్రాహ్మణులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారని, వారికి ప్రభుత్వంతో పాటు బ్రాహ్మణ సంఘ సభ్యులకు కూడా సహాయ సహకారాలు అందించి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేలా కృషి చేయాలని సంఘం సభ్యులు నూతన కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సంఘం గౌరవ సలహాదారులు ఎత్తం సుధాకర్ శర్మ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు పల్లా సాయికుమార్ శర్మ, వనపర్తి జిల్లా బ్రాహ్మణ సమన్వయకర్త భక్షి శ్రీధర్ రావు, వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘం సీనియర్ సభ్యులు విరివింటి అశోక్ శర్మ, మండల సభ్యులు రాంప్రసాద్, నవీనాచార్యులు, మారుతీ కులకర్ణి, చైతన్య ఆచార్యులు, విజయ్ కుమార్, సురేష్ ఆచార్యులు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

● కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన అధ్యక్షుడు జనార్దన్

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రారంభించడం సంతోషకరం. కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మొదటి వారంలో మీ సేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి గాను వికలాంగులకు ఇచ్చే సమయపాలన కొంత సడలించి కనీసం నిర్ణయించిన తేదీ ఆరోజు మొత్తం ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. జిల్లాలో స్లాట్ బుకింగ్ కోసం ప్రతి నెల జిల్లావ్యాప్తంగా కేవలం 50 మందికి మాత్రమే అవకాశం ఇవ్వడం వలన చాలామంది వికలాంగులు మీసేవ సెంటర్ వద్దకు చాలా కష్టపడి ఆటోలలో సైకిల్, స్కూటర్ మీద ఒకరిని సహాయంగా వెంట తీసుకొని వెళ్లడం జరుగుతుంది. కొన్ని గంటల సమయం పాటు మీసేవ సెంటర్ వద్ద కూర్చుని అప్లై చేయడానికి కంప్యూటర్ వద్ద కూర్చుంటే వేలిముద్రలు రావడం లేదు. కొన్ని క్షణాలలోనే. కొన్ని నిమిషాలలోనే స్లాట్ బుకింగ్ సైట్ పోతుంది. ఈ సైట్ కనీసం ఒకరోజు మొత్తం ఉండాలి. కొన్ని మీసేవ సెంటర్లలో కనీసం ఒక్కరికి కూడా ఒక్క వికలాంగుడికి కూడా స్లాట్ బుక్ కావడం లేదు. ఈ స్లాట్ బుక్ కానీ వికలాంగులు ప్రతినెల మీసేవ సెంటర్ వద్దకు రావడం జరుగుతుంది. కొందరు వికలాంగులు సంవత్సరాలు రెండు సంవత్సరాల కానుండి తిరిగిన కూడా సదరం స్లాట్ బుక్ కావడం లేదు. మరొక ముఖ్య విషయం ఏమంటే వికలాంగులకు వారి యొక్క వైకల్యాన్ని బట్టి టెంపరరీ సర్టిఫికెట్లు 2 సంవత్సరాలు లేదా 3 సంవత్సరాలకు కాలపరిమితితో ఇచ్చే సదరం సర్టిఫికెట్లు సమయం అయిపోయిన తరువాత వికలాంగులు మళ్లీ సదరం సర్టిఫికెట్ కోసం రెన్యువల్ చేయడం కోసం మీ సేవ సెంటర్ల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోతున్నారు. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా వైద్య ఆరోగ్యశాఖ ఎంజీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ తేదీని ఒక రోజు మొత్తం ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని వికలాంగులు జిల్లా తరపున జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, విజయ్, గోపీనాథ్, మహేశ్వరి, అన్నపూర్ణ, రాజు, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతామే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి

● సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

టీ మీడియా, జనవరి 5, పెద్దపల్లి:

పెద్దపల్లి జిల్లాకేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ముఖ్యఅతిథిగా పాల్గొని 2024 సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతు ప్రతి పార్టీ కార్యకర్త పార్టీ మరియు ప్రజాసంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామ శాఖ నుండి సభ్యత్వాలు నమోదు చేసుకావాలని ,మండల జిల్లా స్థాయి వరకు వెళ్లి గ్రామీణ ప్రజా సమస్యలపైన ఏప్పటికప్పుడు ప్రజల్లో మమేకమై పని చేస్తానే పార్టీ మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. నూతనంగా ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో ప్రజాపాలన కార్యక్రమనికి మంచి స్పందన వస్తుందని ఈకార్యక్రమాన్ని ఇంక కొద్ది రోజులు గడువు పెంచాలని ఈ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తున్నామని. ఎందుకంటె కొంతమంది బ్రతుకు దేరువుల కోసం గ్రామలనుండి పట్టణాలనుండి వేరే ప్రాంతాలకు వెళ్లి పని చేసుకుంటున్నారని, వారు రాలేక పోయారని, మరి ఇందులో రెండు రోజులు ప్రజాపాలన దరఖాస్తులకు సెలవు రావడంతో ప్రజలు పూర్తిస్థాయిలో దరఖాస్తులు చేసుకోలేకపోయారని, కాబట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సమయం పొడిగించాలని ప్రభుత్వన్ని కోరారు. రానున్న పార్లమెంటు ఏన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీ పోటీలో ఉంటుందని. పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండి, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి నరేంద్రమోడీ సర్కారును ఓడించేదూకు ఏకైక లక్షంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెరుక సతీష్, పట్టణ కార్యదర్శి చెంద్ర గిరి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బాలసాని లెనిన్, ఏఐవైఎఫ్ అధ్యక్షులు మానస్, కుమార్, బండారు సదానందం ,మాచర్ల అంజి, నరేష్, సదయ్య, వంశీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పార్కులను సంరక్షించాలి

● కాంటేస్టెడ్ ఎమ్మెల్యే దయానంద్

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో ప్రభుత్వ పార్కులను కాంటెస్టడ్ ఎమ్మెల్యే టి. దయానంద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ప్రజా ధనం లక్షల రూపాయతో ప్రభుత్వ పార్కుల నిర్మాణం జరిగింది. ఈ పార్కులలో వివిధ రకాల విలువైనా మొక్కలు, చెట్లను క్రీడా పరికరాలు అమర్చారు. కొన్ని లక్షల ధనాన్ని ఈ పార్కుల అభివృద్ధి కి కేటాయించారు. కాని ప్రస్తుతం ఆ పార్కుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిది నామమాత్రపు పర్యవేక్షణ జరుగుతుంది. పార్కు ల పునరాభృద్ధి పై అధికారులు ద్రుష్టి సాగించాలి. పార్కుల పర్యవేక్షణ అధికారులను నియమి%శి%చి పార్కులను ప్రజలకు అందుబాటులకు తీసుకురావాలని తెలిపారు.

అంగన్‌వాడీల నిరాహార దీక్షలు ప్రారంభం

టి మీడియా, జనవరి 5,అమరావతి:

అంగన్‌వాడీ సంఘాల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నుంచి నిరాహార దీక్షలు చేపట్టారు. డిసెంబరు 12 నుంచి జరుగుతున్న సమ్మెకు కొనసాగింపుగా విజయవాడలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను యూనియన్ అఖిల భారత కార్యదర్శి ఎ.ఆర్ సింధు ప్రారంభించారు. శనివారం నుంచి అన్ని జిల్లా కేంద్రాల్లోనూ దీక్షలు ఉంటాయని వెల్లడించారు. నిర్దిష్టమైన డిమాండ్లతో 24 రోజులుగా సమ్మె జరుగుతోందని, మంత్రుల బృందంతో గానీ, సిఎస్‌తో గానీ చర్చలు జరిగినప్పటికీ వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలుకు సంబంధించి నిర్దిష్టమైన హామీ ఏదీ ఇవ్వలేదని పేర్కొన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మారుస్తున్నామని హామీ ఇచ్చినప్పటికీ జిఓ ఇవ్వలేదని తెలిపారు. ఫేస్ యాప్ రద్దు, సంక్షేమ పథకాల అమలుపైనా ఎటువంటి స్పష్టతా ఇవ్వలేదని పేర్కొన్నారు. అంగన్‌వాడీ ప్రధాన డిమాండ్ల కోసం ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని వేతనాల పెంపు ప్రకటన చేయాలని కోరారు. లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె సబ్బరావమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి జె లలితమ్మ, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ప్రధాన కార్యదర్శి విఆర్ జ్యోతిలు హెచ్చరించారు.

7 నుంచి ఈసీ రాష్ట్రాల పర్యటన

టి మీడియా, జనవరి 5,ఢిల్లీ:

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఈ క్రమంలోనే వచ్చే వారం నుంచి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈసీ పర్యటనలు చేపట్టనుంది. తొలి విడతగా దక్షిణాది రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించనుంది. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్‌చంద్ర పాండే, అరుణ్ గోయల్‌తో కూడిన బృందం జనవరి 7 నుంచి రాష్ట్రాల్లో పర్యటించనుంది. తొలుత ఈసీ బృందం జనవరి 7 నుంచి 10వ తేదీ మధ్య.. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లనుందని అధికారులు వెల్లడించారు. ఇప్పటికే డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు దాదాపు అన్ని రాష్ట్రాల్లో పర్యటించి.. లోక్‌సభ ఎన్నికల సన్నాహాలను పర్యవేక్షించారు. ఈసీ బృందం రాష్ట్రాల పర్యటనకు ముందు.. వీరు ఎన్నికల సంఘానికి తమ నివేదికను ఇవ్వనున్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ముందు ఈసీ రాష్ట్రాల్లో పర్యటించడం సాధారణంగా ప్రతిసారీ జరిగే అధికారిక ప్రక్రియనే. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు, సీనియర్ పోలీస

జెడ్పీ చైర్‌పర్సన్‌కు పదవి గండం

- పావులు కదుపుతున్న జెడ్పీటీసీలు

టీ మీడియా, జనవరి 5,నాగర్ కర్నూల్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలపై దృష్టి సారించింది. ఎన్నికల ముందు పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల లెక్కలు వేసుకొని బలం ఉన్న చోట్ల అవిశ్వాస తీర్మాణాలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్‌లో మెజారిటీ జడ్పీటీసీలు కాంగ్రెస్ పక్షాన చేరడంతో అవిశ్వాస తీర్మానం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుత చైర్‌పర్సన్ శాంతాకుమారిపై అవిశ్వాసానికి కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీలు పావులు కదుపుతున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరిన జెడ్పీటీసీలతో మెజారిటీ బలం సంపాదించారు. దీనికి తోడు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో జెడ్పీ పీఠం కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ వేగంగా అడుగులు వేస్తోంది.

కాంగ్రెస్ వైపు మెజారిటీ జెడ్పీటీసీలు:

20మంది జెడ్పీటీసీల సంఖ్య ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఎస్పీ జనరల్ రిజర్వుడ్. ఎన్నికల ముందు జెడ్పీలో బీఆర్ఎస్ పార్టీకి 16, కాంగ్రెస్‌కు నలుగురు జెడ్పీటీసీల సంఖ్య బలం ఉండేది. మెజారిటీ ఉండడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఊరుకొండ జడ్పీటీసీ శాంతాకుమారి ప్రస్తుతం జెడ్పీ

చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ ఏడుగురు జెడ్పీటీసీలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో మొత్తం 11మంది సభ్యులు ప్రస్తుతం కాంగ్రెస్ లో ఉండడంతో మెజారిటి మార్క్ ను క్రాస్ చేశారు.

అవిశ్వాసానికి వేగంగా అడుగులు

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగియడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పూర్తిస్థాయిలో బలం ఉన్న తర్వాత బీఆర్ఎస్ పార్టీకి చెందిన జెడ్పీటీసీ ఎలా ఉంటారని జిల్లా కాంగ్రెస్ పార్టీలో చర్చ నడుస్తోంది. దీంతో ఆలస్యం చేయవద్దనే యోచనలో జెడ్పీటీసీలు వేగంగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావులతో సైతం చర్చించారు. అవిశ్వాస తీర్మానం నోటీసును సైతం సిద్ధం చేశారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చేందుకు జెడ్పీటీసీలు సిద్ధమయ్యారు.

కొత్త జెడ్పీ చైర్‌పర్సన్ ఎవరు..?

అవిశ్వాస తీర్మానంతో పాటు తదుపరి జెడ్పీఛైర్ పర్సన్ ఎవరు అనేదానిపై జెడ్పీటీసీలు మంత్రి జూపల్లితో చర్చించారు. అవిశ్వాసం అనంతరం ఎవరిని జెడ్పీ చైర్మన్ చేయాలన్న అంశంపైనా స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి అనురాధతో పాటు తెలకపల్లి జెడ్పీటీసీ సుమిత్ర జెడ్పీ చైర్పర్సన్ రేసులో ఉన్నట్లు సమాచారం. వీరిలో తెలకపల్లి జెడ్పీటీసీ సుమిత్రను జెడ్పీ చైర్ పర్సన్ గా ఎన్నుకునేందుకే మొగ్గుచూపుతున్నారని తెలుస్తోంది. ఇక అధికార పార్టీ అవిశ్వాసా తీర్మానానికి పలువురు బీఆర్ఎస్ జెడ్పీటీసీలు మద్దతు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు జెడ్పీటీసీలు సైతం కాంగ్రెస్ పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. చూడాలి మరీ నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ రాజకీయాలు ఏ మలుపు తిరుగుతాయో..!

పరిశ్రమల వృద్ధి, హెరిటేజ్‌లో అగ్రస్థానంలో హైదరాబాద్

- ఇస్రో చైర్మన్ సోమనాథ్

టీ మీడియా, జనవరి 5, హైదరాబాద్:

పరిశ్రమల వృద్ధి, హెరిటేజ్‌లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉన్నదని ఇస్రో చైర్మన్ సోమనాథ్ అన్నారు. చంద్రయాన్-3 దేశం మొత్తం గర్వించేలా చేసిందని తెలిపారు. పరాజయాలను అధిగమించి మూడు ప్రాజెక్టుల్లో విజయాను సాధించామని చెప్పారు. జేఎన్‌టీయూ హెచ్ కాన్వకేషన్‌కు ఇస్రో చైర్మన్ సోమనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ నరసింహా రెడ్డి ఇస్రో చైర్మన్‌కు గౌరవ డాక్టరేట్ అందించారు. అనంతరం సోమనాథ్ మాట్లాడుతూ.. వర్సిటీలతో కలిసి పనిచేయడంపై వీసీతో చర్చించానన్నారు. తక్కువ ఖర్చుతో ప్రాజెక్టులు చేసేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో మరిన్ని అంకురాలు, పరిశ్రమలు రావాలని చెప్పారు. తన జీవితంలో రాకెట్ రూపకల్పనలో ఎన్నో తప్పులు చేశానని పేర్కొన్నారు. అపజయం గెలుపునకు పాఠం లాంటిదన్నారు.

పశ్చిమబెంగాల్‌లో ఈడి అధికారులపై దాడి

- ఇద్దరికి గాయాలు

టీ మీడియా, జనవరి 5,కోల్‌కతా :

పశ్చిమబెంగాల్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అధికారులపై శుక్రవారం దాడి జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు అధికారులకు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.రేషన్ స్కామ్‌కి సంబంధించి అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన బ్లాక్ లెవల్ నేతల నివాసాలపై సోదాలు జరిపేందుకు వెళుతుండగా.. సందేశ్‌కలి గ్రామానికి సమీపంలో దాడి జరిగినట్లు వెల్లడించాయి. టిఎంసి నేత నివాసం ఎదుట గుమిగూడిన ఆయన మద్దతుదారులు తాము అక్కడికి చేరుకోగానే దాడికి దిగారని, తమ కార్లను ధ్వంసం చేసినట్లు ఈడి బృందం తెలిపింది. కారు అద్దాలు పగిలిపోయాయని పేర్కొంది. ఘటనా స్థలానికి చేరుకున్న భద్రతా సిబ్బంది విచారణ చేపడుతోంది.వివరాల ప్రకారం.. టిఎంసి నేత షేక్ షాజహాన్, బంగావ్ మునిసిపాలిటీ మాజీ చైర్మన్ శంకర్ ఆదిల నివాసాలపై నేడు ఈడి సోదాలు జరపాల్సి వుంది. షేక్ షాజహాన్ నార్త్ 24 పరగణాల జిల్లా పరిషత్‌కు చెందిన ఫిషరీస్ అండ్ యానిమల్ రీసోర్సెస్ అధికారి మరియు సందేశ్‌కలి 1 బ్లాక్ అధ్యక్షుడు.

నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

నిస్వార్థ ఆర్గనైజేషన్ %=వస్త్ర అశీ% : 455/2022 . 9849893907 అధ్వర్యంలో జీ. సురేందర్ రెడ్డి (పిడి) పుట్టినరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమాన్ని జి. సురేందర్ రెడ్డి ప్రారంభించారు. యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటం చాలా గొప్ప విషయమని రక్త దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,సుధీర్ కుమార్ రెడ్డి, మురళి, ప్యార్సాని అరవింద్, రాజశేఖర్, సీనియర్ క్రీడాకారులు పాండు, వెంకటస్వామి, ప్రశాంత్, స్వామి,నవీన్,ఆదిత్య,యువరాజ్, మహేష్, దేవరాజ్ పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాల పథకం వర్తింపు

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

టీ మీడియా, జనవరి 5, పెద్దపల్లి :

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పూసాలలో పదమూడు, పద్నాలుగవ, వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని ప్రజలందరి నుంచి అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తులను స్వీకరించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు అలాగే ప్రభుత్వం ఏర్పడిన నలభై ఎనిమిది గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు రెండు గ్యారంటీలను అమలు చేసి అయిదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది అన్నారు.

ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

- కౌన్సిలర్ శ్రీ రాముడు యాదవ్

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

కొల్లాపూర్ పట్టణంలోని 7వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి 6 గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించిన కౌన్సిలర్ శ్రీ రాముడు యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందని 7వ కౌన్సిలర్ రాముడు యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సత్యం అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సంబంధిత అధికారులతో కలిసి వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, ఆర్పీ, అంగన్వాడి, ఆశ మున్సిపాలిటీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి

టీ మీడియా, జనవరి 5, పెద్దపల్లి :

మన దేశ పురాతన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు పండుగ యొక్క విధానాన్ని జరుపుకునే పద్ధతులను విద్యార్థుల ప్రత్యక్షంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. దీంతో విద్యార్థి దశలోనే విద్యార్థులకు పండుగ యొక్క ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే గ్రామీణ ప్రాంతంలో ఇంటింటా అహ్లాదకరమైన వాతావరణం, హరిదాసుల కీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలు పిండి వంటల తయారీ వ్యవసాయ పనులు గోదాదేవి కళ్యాణం బొమ్మల కొలువు లాంటి కార్యక్రమాలు అబ్బుర పరుస్తాయన్నారు. గ్రామీణ వాతావరణాన్ని తలదన్నేలా చేసి సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం అంతేకాకుండ కొత్త పోకడలతో మన సంస్కృతి సాంప్రదాయాలు నిర్లక్ష్యానికి గురైన ప్రస్తుతం మన పాఠ్యాంశాల్లో మన పండుగలు యొక్క విశిష్టతను తెలుపుతూ ఆదరణలోకి తీసుకురావడంతో మనసంస్కృతి సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది అన్నారు హరిదాసులు గంగిరెద్దుల వారికి నరేందర్ రెడ్డి ధాన్యాన్ని ఉన్ దానం చేయగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి పరిరక్షణ పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ కాలమాని-2024 అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరణ

టీ మీడియా, డిసెంబర్ 5, పెద్దపల్లి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్యూటిఎఫ్)- 2024 కాలమానిని జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ చేతుల మీదుగా, జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం షేక్, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆల్వాల నాగేశ్వరరావు మరియు కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో కేజీబీవీ మరియు యుఆర్ఎస్ లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు రెండు నెలల నుంచి జీతాలు అందడం లేదని సమగ్ర శిక్షలో పనిచేయుచున్న ఉద్యోగుల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ల నియామకానికి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.

రైతులు భూముల రీ సర్వే సవరణలను సద్వినియోగం చేసుకోవాలి

- తహసిల్దార్ జనార్దన్ శెట్టి

టీ మీడియా, జనవరి 5, మహానంది:

రైతులు భూముల రీ సర్వే సవరణలను సద్వినియోగం చేసుకోవాలని మహానంది తహసిల్దార్ జనార్దన్ శెట్టి కోరారు.శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 2వద్ద సర్పంచ్ చంటి అధ్యక్షతన రీ సర్వే సవరణలపై గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ జనార్దన్ శెట్టి, భూముల రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 16వ తేదీ వరకు రీ సర్వే సవరణ పై గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు భూముల రి సర్వే లపై సందేహాలు ఉంటే, సంబంధిత అధికారులతో గ్రామ సభలలో పాల్గొని సవరించుకోగలరని తెలిపారు.రైతులు భూ సర్వే లో జరిగిన పొరపాట్లు సవరణకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు, సంబంధిత రికార్డులను లేదా పత్రాలను గ్రామ సభల్లో వచ్చిన అధికారులకు అందజేసి సవరణలు చేసుకోవాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, వీఆర్వో చంద్రమోహన్, సర్వేయర్లు కృష్ణ, కవిత, పార్థసారథి, శ్రీధర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన ప్రజా పాలన

- మండలఅధ్యక్షులు ఎ.విజయవర్ధన్ రెడ్డి

టీ మీడియా, జనవరి 5, పెబ్బేరు :

పెబ్బేరు మండల పరిధిలోని పాతపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ రవీందర్ నాయుడు అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి హాజరై ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అభయహస్తం ఆరు గ్యారెంటీలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతుందన్నారు. సొంతింటి కల సాకారం అవుతుందని మరికొద్ది కాలంలోనే పేద మద్దతు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో లబ్ధిని చేకూర్చుతోందని తెలిపారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ పాతపల్లి గ్రామ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాపాలన కార్యక్రమ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే ప్రభుత్వం

- శ్రీలక్ష్మి వేణుగోపాల్ యాదవ్ కౌన్సిలర్

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

కొల్లాపూర్ పట్టణంలోని 8వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి 6 గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించిన కౌన్సిలర్ శ్రీ లక్ష్మి వేణుగోపాల్ యాదవ్ .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందని.కౌన్సిలర్.శ్రీ లక్ష్మీ వేణుగోపాల్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమయ్య నాయుడు, దాసరి సాయికుమార్ యాదవ్ యువ నాయకులు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సంబంధిత అధికారులతో కలిసి వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బద్దుల భవాని, దాసరి పద్మ, కొమ్మశివ,యూత్ బాలరాజు, మైనార్టీ యువ నాయకులు, ఆజాం బాబా,తదితరులు పాల్గొన్నారు.

గిరజనుల జీవనోపాధి, వసతుల కల్పనకు ప్రణాళికలు

టీ మీడియా, జనవరి 5, మహానంది:

మహానంది మండలం ఆర్. యస్. గాజులపల్లె గ్రామంలోని చెంచుకాలనిలో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం తహశీల్దార్ జనార్దన్ శెట్టి, ఎంపిడిఓ శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. చెంచుకాలనిలోని గిరిజనులందరికి పక్క ఇళ్ళు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామనికి రహదారుల నిర్మాణము, ప్రతి ఇంటికి విద్యుత్, అందరికి విద్యా నాణ్య మైన విద్య, నైపుణ్య వికాసం, అందరికి ఆరోగ్యం, అందరికి పౌష్టిక ఆహారము, జీవనోపాదులు మెరుగు పరుచడం మరియు ప్రచార సాధనలా సౌకర్యలు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎపివో మనోహర్, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

హస్తినలో సీఎం రేవంత్ బిజీబిజీ

(మొదటిపేజీ తరువాయి...)

ఉంది.ఇక.. గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర జలవనరుల శాఖ మంత్రితోపాటు మరో ఇద్దరు మంత్రులను కలిశారు. ఇక.. ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అదేవిధంగా ఏటా జాబ్ క్యాలండర్ ఇస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ప్రభుత్వం దృష్టిసారించింది. మరోవైపు టీఎస్‌పీఎస్సీపై పలు ఆరోపణల నేపథ్యంలో చైర్మన్ జనార్దన్ రెడ్డితోపాటు ముగ్గురు సభ్యులు రాజీనామా చేసిన విషయం విధితమే. వారి రాజీనామాలను గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు.

పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వండి

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్? ఇరిగేషన్? పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరుతూ సీఎం రేవంత్?రెడ్డి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్? కూడా ఉన్నారు. ఇక.. సంక్రాంతి పండుగకు ముందే నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ నాయకత్వంతో రేవంత్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఏఐసీసీతో జరిగే ఈ సమావేశానికి కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

9న రాజ్యసభ ప్రివిలేజ్ కమిటీ భేటీ

- ఎంపిల సస్పెన్షన్‌పై చర్చ

టి మీడియా, జనవరి 5,న్యూఢిల్లీ బ్యూరో :

రాజ్యసభ ప్రివిలేజెస్ కమిటీ సమావేశం ఈ నెల 9న ఎంపి హరివంశ్ అధ్యక్షతన జరగనున్నది. ఇటీవల ముగిసిన శీతాకాల సమావేశాల్లో 11 మంది ఎంపిల సస్పెన్షన్‌కు సంబంధించిన కేసుతో సహా పలు అంశాలపై కమిటీ నిర్ణయం తీసుకోనున్నది. శీతాకాల సమావేశాల్లోనే 46 మంది సభ్యులను రాజ్యసభ నుంచి కూడా సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇందులో 11 మందిపై సభ ప్రివిలేజ్ కమిటీకి పంపారు. ఈ కమిటీకి డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ నేతృత్వం వహించనున్నారు. సస్పెన్షన్ వ్యవహారంపై రాజ్యసభ కమిటీ సమావేశం ఇంకా పెండింగ్‌లో ఉంది. ప్రివిలేజ్ కమిటీ నివేదిక వచ్చే వరకు ప్రతిపక్ష పార్టీల ఎంపిలు జెబి మాథర్ హిషామ్, హనుమంతయ్య, నీరజ్ డాంగి, రాజమణి పటేల్, కుమార్ కేత్కర్, జిసి చంద్రశేఖర్, బినోరు విశ్వం, సంతోష్ కుమార్, ఎం మహ్మద్ అబ్దుల్లా, జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీం సస్పెండయ్యారు.

మహానందిలో బహిరంగ వేలాల ద్వారా రూ.2.79 కోట్ల ఆదాయం

- ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి

టీ మీడియా, జనవరి 5, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో శుక్రవారం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో పోచ బ్రహ్మానంద రెడ్డి వసతి భవనంలో బహిరంగ వేలాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కొబ్బరికాయలు పూజా ద్రవ్యాల వేలాలకు 47 లక్షల 2వేల రూపాయలు భూమా మహేష్, ఉభయ టోల్ గేట్ ల నిర్వహణ టెండర్ ఒక కోటి 71 లక్షలు శివకుమార్ రెడ్డి, సెల్ పాయింట్ టెండర్ 18 లక్షల 27వేలు టీ. మనోహర్ రెడ్డి, సాంప్రదాయ దుస్తులు టెండర్ ఎనిమిది లక్షల 50 వేలు హరినాథ్ బాబు, మరుగుదొడ్ల నిర్వహణ టెండర్ 12 లక్షల 50 వేలు టి. మహాలక్ష్మి, పాదరక్షలు భద్రపరచుకొను టెండర్ 16 లక్షల మూడు వేలు ఎల్. వేణుగోపాల్ రెడ్డి లు దక్కించుకున్నారని తెలిపారు. ఈ టెండర్ల ద్వారా దేవస్థానానికి రెండు కోట్ల 79 లక్షల 17 వేల 35 రూపాయలు ఆదాయం వచ్చినట్లుగా ఈవో తెలిపారు. అదేవిధంగా నవగ్రహాల వద్ద దీపాల నిర్వహణ మరియు కొబ్బరికాయలు ప్రోగు చేసుకొని హక్కు టెండరు మరియు వాహన పూజ టెండర్లకు, టెండర్ దారలు రానందున వాయిదా వేసినట్లుగా ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ ఈవో జనార్దన్ శెట్టి, ఏ ఈ ఓ మధు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ కలెక్టర్ కి వినతి పత్రం

టీ మీడియా, జనవరి 5, పెద్దపల్లి :

తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ పెద్దపెల్లి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ వేతనాలు గౌరవ వేతనం, బ్రే క్ ఫాస్ట్ సంబంధించిన బిల్లు వేతనం గత నాలుగు నెలలుగా చెల్లించనందున జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించనప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు అధికారుల నుండి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మార్కెట్లో గుడ్డు రేటు ఏడు రూపాయలు ఉంటే ప్రభుత్వం ఐదు రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది. కోడిగుడ్లను అందించలేమని గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వానికి అధికారులకు తెలిపినప్పటికీ ప్రభుత్వం గానీ అధికారులు కానీ పట్టించుకోకుండా మధ్యాహ్నం భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తు,ఇచ్చే 3,000 ఉదయం బ్రేక్ ఫాస్ట్ రాగి జావా, కోడిగుడ్లు మధ్యాహ్నం భోజనం నిర్వహించాలంటే మధ్యాహ్న భోజన కార్మికులను ఫుల్ టైమర్ గా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ప్రభుత్వమే నిత్యవసర వస్తువులను గ్యాస్ ను వంట పాత్రలను ఇవ్వాలి ఈనెల 10వ తారీకు లోపు మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన బిల్లులు మొత్తం చెల్లించని యెడల జనవరి 15వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం నిల

విశాఖలో పంజాబ్ సీఎం భగవంత్

- ఐదు రోజులు పాటు బస
- వెల్ నెస్ సెంటర్ లో మెడిటేషన్ కోర్స్ కోసం

టీ మీడియా, జనవరి 5, విశాఖ :

సాధారణంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంకొక రాష్ట్రంలో పర్యటిస్తే చాలా ఆసక్తికరమైన పరిణామంగా చూస్తాం. అలాంటిది ఏకంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంకొక రాష్ట్రంలో ఐదు రోజులు పాటు బస చేశారంటే వినడానికే చాలా కొత్తగా, అంతకంటే ఆసక్తిగా ఉంటుంది. సాధారణంగా ఏదైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తన రాష్ట్ర పరిధి దాటి ఏదైనా విదేశీ పర్యటన ఉంటే తప్ప.. దేశీయ పర్యటనకు వెళ్ళినప్పుడు అదే రోజు తిరిగి రావడం, లేదంటే రెండో రోజైనా కచ్చితంగా తిరిగి తన రాష్ట్రానికి వస్తుండడం జరుగుతుంది. కానీ పంజాబ్ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి నాలుగు రోజులు గడిచింది. మరో రోజు కూడా ఆయన ఆంధ్ర ప్రదేశ్ లోనే ఉండనున్నారు. ఐదు రోజులు పాటు ఆయన విశాఖలో ఏం చేస్తున్నారు అన్న దానిపై ప్రస్తుతం ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇన్ని రోజులు పాటు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తన రాష్ట్రాన్ని వదిలేసి ఇక్కడ ఎలా ఉంటున్నారు? అందుకు బలమైన కారణాలు ఏమైనా ఉన్నాయా? ఎక్కడ ఉంటున్నారు? అన్ని రోజులు పాటు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో ఏం చేస్తున్నారు? అన్న అంశాలపై విస్తృతమైన చర్చ జరుగుతూ ఉంటుంది. ప్రస్తుతం అలాంటి చర్చే పంజాబ్

ముఖ్యమంత్రి భగవత్ మాన్ పై జరుగుతుంది

విశాఖ ఎందుకు వచ్చారంటే?

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ జనవరి 2వ తేదీ మంగళవారం విశాఖపట్నం వచ్చారు. విశాఖ బీచ్ రోడ్ లో ఉన్న ప్రఖ్యాత వెల్ నెస్ సెంటర్ లో మెడిటేషన్ కోర్స్ కోసం పంజాబ్ ముఖ్యమంత్రి వచ్చారు. దీనిని బేపార్క్ అని కూడా పిలుస్తారు. ఇది దేశంలోనే అత్యంత ప్రఖ్యాతి చెందిన వెల్నెస్ సెంటర్ ఇదే. తూర్పు తీర బంగాళాఖాత సముద్ర తీరానికి అభిముఖంగా ఎత్తైనకొండపై అత్యంత ఆహ్లాదకరమైన, విలాసవంతమైన సౌకర్యాలతో సెవెన్ స్టార్ హోటల్ ని మైమరిపించే వెల్నెస్ సెంటర్ ఇది. ఇక్కడ శారీరక, మానసిక రుగ్మతులకు ప్రకృతి వైద్యాన్ని అందిస్తారు. ఇక్కడ అందుబాటులో ఉండే థెరపీలు అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచాయి. అందుకే ఇక్కడికి దేశ విదేశాల ప్రముఖులు సందర్శిస్తూ ఉంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని పలువురు మంత్రులు ఉన్నతాధికారులు తమకు సమయం అనుమతించినప్పుడు ఈ సెంటర్ కి వచ్చి చికిత్స తీసుకుని మానసిక శారీరక ఉల్లాసాన్ని పొందుతూ ఉంటారు. అందుకే ఇక్కడ నిత్యం పలువురు కేంద్ర మంత్రులతో పాటు ఉన్నతాధికారులు ఎవరో ఒకరు ఉంటుంటారు. ఇక్కడ కట్టుదిట్టమైన భద్రత కూడా ఉంటుంది. సాధారణంగా అక్కడికి వచ్చే వాళ్ళు వివరాలను కూడా చాలా గోప్యంగా ఉంచుతారు. వచ్చి వెళ్లిన విషయాన్ని రహస్యంగానే ఉంచుతారు.

పెమా వెల్ నెస్ సెంటర్ కు ప్రాముఖ్యత?

శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సామరస్యాన్ని సాధ్యం చేసేందుకు అనుకూలీకరించిన పలు ప్రోగ్రామ్‌లతో ఈ వెల్‌నెస్ రిసార్ట్ డిజైన్ చేయడం జరిగింది. దీనికి పెమా వెల్‌నెస్ అని పేరు. ఇక్కడ సంపూర్ణ మానసిక, శారీరక వైద్యంతో పాటు జ్ఞానాన్ని ఉద్దీపించే విధంగా రూపొందించిన రిసార్ట్. ఇక్కడ ఉండే హీలింగ్ కోర్స్‌లలో రోజువారీ జీవితంలో ఒత్తిళ్లను అధిగమించే విధంగా మానసిక దృఢత్వాన్ని పొందే విధంగా ప్రోగ్రామ్స్ ఉంటాయి.

విశాఖలోని జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా సిటీకి పంజాబ్ సీఎం

విశాఖ లో ఐదు రోజుల పాటు వెల్‌నెస్ సెంటర్‌లో మెడిటేషన్ కోసం వచ్చిన పంజాబ్ సీఎం, నాలుగో రోజైన శుక్రవారం విశాఖ ఫార్మా సిటీ ని సందర్శించారు. రాంకీ ఫార్మా ను సందర్శించి ఫార్మా సంస్థల ఏర్పాటు, ఎఫ్లూయింట్ ట్రీట్మెంట్ ప్లాంట్, కాలుష్య నియంత్రణ కు సంబంధించిన చర్యలు, అక్కడ ఉత్పత్తులు, ఎగుమతులు లాంటి అనేక అంశాలను అడిగి తెలుసుకున్నారు భగవంత్ మాన్ సింగ్. పంజాబ్ లో కూడా అత్యున్నత కాలుష్య నియంత్రణ ప్రణామాలతో ఫార్మా సిటీ ని ఏర్పాటు చేసే ప్రణాళిక ఉన్నట్టు వివరించారు.

ఐదు రోజుల పర్యటన పై పంజాబ్ బీజేపీ సెటైర్లు

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విశాఖ పర్యటనపై ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సునీల్ కుమార్ జాఖర్ సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. "ముఖ్యమంత్రి భగవంత్ మాన్ జీ నాలుగు రోజుల పాటు ధ్యానం కోసం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళారు. ఇది చాలా విచిత్రంగా అనిపిస్తుంది. అలా చేయడం ద్వారా అతను పంజాబ్‌లోని హోషియార్‌పూర్ ధ్యాన కేంద్రం సరిపోదని నిరూపించడానికి ప్రయత్నిస్తున్నాడా? లేక ఆయన హోషియార్‌పూర్‌లో తాజాగా కేజ్రీ వాల్ బస చేయడం విపాసన ధ్యానం చేయడం కోసం కాదని, కేంద్ర ఏజెన్సీల నుండి పారిపోయి సురక్షితమైన స్వర్గాన్ని కోరుకునేందుకే అని ఆరోపణలను బహిర్గతం చేయడమా? అంటూ ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

ఘోర రోడ్డు ప్రమాదం...

- ఆరుగురు మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం

టీ మీడియా, జనవరి 5, మహబూబ్?నగర్:

జిల్లా బాలానగర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించగా.. ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ఆగిఉన్న ఆటోతో పాటు బైక్?ను డీసీఎం వాహనం ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక బాలిక ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసింది. మృతులు మోతి ఘనపూర్ వాసులుగా గుర్తించారు పోలీసులు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంపై స్థానికుల ఆందోళన చేపట్టారు. డీసీఎం అద్దాలు ధ్వంసం చేశారు. అలాగే వాహనం మొత్తాన్ని నిప్పంటించి తగులబెట్టారు. తండాల నుంచి గిరిజనులు మండల కేంద్రమైన బాలనగర్‌లో జరిగే వారపు సంతకు వచ్చారు. కూరగాయలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసి ఆటోలో తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మృతులు బాలానగర్ మండలంలోని మేడిగడ్డ తండా, నందారం, బీబీనగర్ తండా వాసులుగా గుర్తించారు. జాతీయ రహదారి 44పై బైఠాయించి నిరసన చేస్తున్నారు. ఈ ప్రమాదంతో కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ ప్రమాదంపై పోలీసులు రంగంలోకి దిగి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. తప్పు ఎవరిది.. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. ముందు ట్రాఫిక్ ను కంట్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయాలపాలైన బాధితులను ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

- కౌన్సిలర్ జిలకర మహేష్

టీ మీడియా, జనవరి 5, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ అమరవాది ఐదవ వార్డులో శుక్రవారం వార్డు కౌన్సిలర్ జిలకర మహేష్ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా అర్హులైన ప్రజలందరూ దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తుల స్వీకరణకు జనవరి 6 చివరి తేదీ కావున అందరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ నవీన్, ఆర్పి రాజేశ్వరి, ఆశ వర్కర్ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ పిఎంపి వైద్యులందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులందరూ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని వారికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని, వైద్యులందరూ దేవుళ్ళతో సమానమని వైద్య వృత్తిని వ్యాపార కోణంలో చూడకూడదని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆర్ఎంపీ, పి.ఎం.పి వైద్యుల విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్.ఎం.పి, పిఎంపి వైద్యులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఆర్ఎంపి పిఎంపి వైద్యులు సంఘం భవన నిర్మాణానికి తన వంతు కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి 25 వ వార్డు లోని కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ అధ్యక్షతన ప్రజా పాలన అభయ అస్తం కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఎలక్షన్ల ముందర హామీ ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారంగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినది ఆ భాగంగానే ప్రజా పాలన అభయ అస్తం పేరుతో గ్యారెంటీల దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. ఇంకా దరఖాస్తులు మిగిలిపోయిన ప్రజలు దరఖాస్తులు చేసుకోకుంటే వెంటనే చేసుకోవాలి. గతంలో బీర్అర్ఎస్ ప్రభుత్వం ప్రజల దగ్గరికి ఏనాడూ రాలేదు. ప్రజల సమస్యలు పట్టించుకోలేదు ఇప్పుడు కాంగ్రెస్

ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజల సమస్యలను తీర్చుకుంటూ ముందుకెళ్తుంది. మీ ఊరిలో మీ వార్డులో ఏ సమస్య ఉన్న నేరుగా నన్ను కలవండి వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తాను ఎలక్షన్ల ముందర ఇచ్చిన హామీలను 100 రోజుల్లో నెరవేరుస్తాం అని గౌరవ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, బ్రహ్మచారి, విభూతి నారాయణ, చీర్ల సత్యం, జయసుధ, మధు గౌడ్, సుమిత్ర యాదగిరి, కోఆప్షన్ నెంబర్ కైరున్ బేగం, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, 25 వ వార్డు అధ్యక్షులు రఘు, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, జంగిడి రాజు, తిరుపతయ్య, ఎస్ ఎల్ ఎన్ రమేష్, రాములు, ఆల్ట్రా నాసిర్, అమీద్, ముఖీద్ బాబ్జి, ట్రాక్టర్ రాములు, శ్రీకాంత్, ఆదిత్య, విజయ్, గజ్జల విజయ్, పి వెంకటేష్, శ్రీను, రంజిత్ కుమార్, శశాంత్ సాగర్, కంచరాజు, చుక్క రాజు ,శశివర్ధన్ రెడ్డి, అస్లాం, లతీఫ్ , వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు

- ఎస్పీ అంజాద్

టీ మీడియా, జనవరి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం శుక్రవారం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ ముస్కన్ స్మైల్ ఎక్స్ కార్యక్రమంలో ఈ రోజు నాచనాల్లి గ్రామ సమీపంలో పెబ్బేరు రోడ్డుపై ఒక హార్వెస్టర్ దగ్గర క్లీనర్ గా 15 సంవత్సరాల బాల కార్మికుడు పనిచేయుచుండగా అట్టి కార్మికున్ని ఇన్స్పెక్షన్ రిపోర్ట్ (ఐఆర్)విధించి (సిడబ్ల్యూసి) చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడమైనది. ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ ఎక్స్ ఎస్ ఐ శ్రీ అంజద్ మాట్లాడుతూ సంతోషంగా చదువుకుంటూ ఆట పాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలాని పిలుపునిచ్చారు. సమాజంలో బాల కార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతో

మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టి చాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టి చాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలన లో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. వనపర్తి పరిధిలో మానవ అక్రమ రవాణా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా మీద ఉక్కు పాదం మోపుతున్నమని, ప్రత్యేక బృందాల ద్వారా ఎంతో మందిని రక్షించామని, కేసులు నమోదు చేశామని తెలిపారు. ఒడిషా, బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇటుక బట్టి కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదు అని వారి నివాస ప్రాంతం లోనే ఉన్న పాఠశాలలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ సుగుణ, కానిస్టేబుల్స్ ఆంజనేయులు, వెంకటస్వామి, నరసింహలు పాల్గొన్నారు.

జై శ్రీరామ్ అంటూ భక్తులకు అయోధ్య అక్షింతల పంపిణీ

టీ మీడియా, జనవరి 5, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ లో శుక్రవారం శ్రీ కోదండ రామాలయానికి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అంబ ప్రసాద్ ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం సీతారామ చంద్రమూర్తుల ఉత్సవ విగ్రహాలను రథం కు ఘన స్వాగతం పలుకుతూ మహిళలు మంగళ హారతులతో కోలాటాలు ఆడుకుంటూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నినాదాలు చేస్తూ పురవీధుల గుండా ఊరేగిస్తూ రథాన్ని ముందుకు సాగనంపారు. అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలను భక్తులకు అందజేశారు. అయోధ్య రామ మందిరం విశిష్టతను తెలియజేసే విధంగా ఇంటింటా భక్తులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అంబా ప్రసాద్ మాట్లాడుతూ అయోధ్య రాముడి పునర్నిర్మాణం చేపట్టిన తర్వాత ప్రాణ ప్రతిష్టాపన అక్షింతలు రామాలయం గుడికి అందించడం శుభ పరిణామమని, అక్షింతలకు ఎంతో పవిత్రత ఉందని, ఈ అక్షింతలు పొందడం వలన అనేక శుభాలు కలుగుతాయని, శ్రీరామచంద్రమూర్తిల ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉంటారని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు చిలుముల కొమురయ్య, జాడి సతీష్, హరి, పవన్, శ్రీనివాస్, సాయి, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే, సన్నిహితుల నివాసాల్లో ఈడి సోదాలు

టి మీడియా, జనవరి 5,చండీగఢ్ :

అక్రమ మైనింగ్ కేసులో హర్యానా మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్ సింగ్, సన్నిహితుల నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) జరిపిన సోదాల్లో కోట్లాది రూపాయల నగదు, విదేశీ తుపాకులు గుర్తించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 100 మద్యం బాటిళ్లు, ఐదు కేజీల విలువైన బంగారం, వెండిని గుర్తించినట్లు పేర్కొన్నాయి. గురువారం మొదలైన ఈ సోదాలు శుక్రవారం కూడా కొనసాగుతున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి) మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్ సింగ్, అతని సన్నిహితుల నివాసాల్లో గురువారం ప్రారంభమైన ఈ సోదాలు శుక్రవారం కూడా కొనసాగుతున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ కేసుకు సంబంధించి హర్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేందర్ పన్వార్, దిల్‌బాగ్ సింగ్‌లతో పాటు పలువురికి చెందిన 20కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు సమాచారం. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం సోనిపట్, మొహాలి, ఫరీదాబాద్, చండీగఢ్, కర్నాల్ మరియు యమునా నగర్‌లలోని పలు చోట్ల సోదాలు జరిగాయి. మైనింగ్‌కు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తోందని తెలిపాయి., దిల్‌బాగ్ సింగ్ ఐఎన్ఎల్‌డి నేత అభయ్ సింగ్‌కి అత్యంత సన్నిహితుడు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతుల నిరసనకు మద్దతుగా హర్యానా శాసనసభకు అభయ్ సింగ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.



ఏడవ రోజు కొనసాగిన ప్రజాపాలన

టీ మీడియా, జనవరి 5, రేవల్లి :

తెలంగాణ రాష్ట్ర మొత్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రకటించడంతో మండలంలోని చెన్నారం గ్రామంలో శుక్రవారం తహసిల్దార్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రజా పాలన నిర్వహించారు. గ్రామంలో 734 కుటుంబాలకు గాను ప్రజా పాలనలో 1130 దరఖాస్తులు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యుత్ అధికారులు, చెన్నారం గ్రామం ఎంపిటిసి వల్లమ్మ శాంతయ్య, గ్రామ సర్పంచ్ రమేష్, గ్రామ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, బంకల ప్రభు దాసు, కిల్లె బిరయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామచందర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.